11

# నియమములు మరియు అంతర్లీనార్ధములు

బైబిలు జీవితము కొరకైన నియమముల పట్టిక కాదు (కొన్ని చోట్ల అది నియమమును కలిగియున్నప్పటికి), కాని విభిన్నమైన సాహిత్య శైలి కలిగియున్నది. యిట్టి విభిన్నమైన శైలిలో దేవుడు జనులతో మాట్లాడుటలోని ఉద్దేశము ఆయనతో సంబంధము కలిగించుకొనుటకు ప్రోత్సహించును (యోహాను 17:3; హెబ్రీయులకు 8:10–12 చూడు). మనము ఆ సంబంధమునందు ఎదుగుచుండగా, ఆయన మనకొరకు పరచిన యితర లక్ష్యములను, కూడ గుర్తెరుగుదుము: ఆయన యొక్క పరిశుద్ధతను పంచుకొనుట (హెబ్రీయులకు 12:10) మరియు ఆయన కుమారుడైన యేసునందు బయలుపరచబడినట్టుగా ఆయన స్వరూపములోనికి మార్పుచెందుటయై యున్నది (రోమీయులకు 8:29; 2 కొరింథీయులకు 3:18; కొలొస్సయులకు 1:15).

బైబిలునందు దేవుడు జనులతో వ్యవహరించుటను చూచుటచే, ఆయన యేమి కోరుకొనుచున్నాడో మరియు ఆయన యేమి అనుమతించుచున్నాడో అను రెండింటిని మనము నేర్చుకొందుము. అదేవిధముగా, మనము మనలను గూర్చి కూడ కొంత నేర్చుకొనగలము. దేవుడు మనలను ఆలోచించి, నేర్చుకొను మరియు ఆయనతో మనము సంబంధమునందు ప్రవేశించవలెనో, వద్దో స్వతంత్రముగా ఎంచుకొను సామర్థ్యము గలవారినిగా సృజించెను. మనము లేఖనముల పఠనమునందు సామర్థ్యమును వర్తించగా, వాటియందలి సూత్రములను గ్రహించుటకు, వాటిని విశాలమైన దృక్పథముతో అనుసరించుటకు దేవుడు తన చిత్తమునందు కనుపరచిన జ్ఞానమును మరింతగా ప్రశంసింతుము. బయలుపరచబడిన ఆ *నియమములను* యే ప్రక్రియతో మనము అర్థము చేసుకొందుము మరియు తర్కబద్ధముగా వాటిని ఎట్లు అన్వయింతుము?

## నియమములు మరియు తర్కము

బైబిలు ప్రతి సమయము, స్థలము మరియు సందర్భముకొరకై నేరుగా (వివరణాత్మకముగా) చెప్పబడిన నియమములను కలిగియుండలేదని కనుగొనుట అనేక మంది ప్రజలకు ఆశ్చర్యమును కలిగించును. జీవితము యొక్క సమస్త అంశముల కొరకై నిజముగా మార్గము బైబిలు చూపునో, లేదో అని కొందరిని ఆశ్చర్యపరచును. కొలొస్సయులకు 3:17 యొక్క వెలుగులో ఈ ప్రశ్న ప్రాముఖ్యమై యున్నది, ఈ వచనము *సమస్తము* క్రీస్తు అధికారముచే, లేదా ఆయన నామమునందు జరుగవలెనని పేర్కొనుచున్నది. మనము జీవితములోని సమస్త విషయముల కొరకైన సమగ్రమైన నియమముల పట్టికను కలిగియుండలేదు, కనుక దీని అర్థము పౌలునకు పూర్తిగా తెలియపరచబడలేదా?[1] జీవితమునందలి కొన్ని భాగములు ఆయన యొక్క అధికారముచే పరిపాలించబడుట లేదా? ఈ పాఠమునందు నియమముల ద్వారా దేవుని చిత్తము యొక్క బయల్పాటు (revelation of God's will through principles) – అది జ్ఞానయుక్తమైన అనుగ్రహమైయున్నది – ఉండదగిన ప్రతి సందర్భము కొరకైన

ప్రత్యేకమైన సందర్భము యొక్క నియమముల కంటెను మరింత సమగ్రమైనది.

అయితే మనము ఈ అంశమును మనము దీనిని వివరించుటచే బాగుగా అర్థము చేసుకొందుము. ఒక కారు నడుపు విషయమునకు దేవుని వాక్యము ఎట్లు వర్తించునో మరొక్కసారి ఆలోచించుము. కారులకు సంబంధించి బైబిలు వివరణాత్మకముగా (నేరుగా) యేమియు చెప్పుట లేదు. 1,900 సంవత్సరముల క్రితము బైబిలు నందలి రచనలు వ్రాయ బడియుంటుండగా, ఈ ఆధునిక యంత్రములకు సంబంధించిన లేఖనము కలిగియున్నట్టయితే మనము ఆశ్చర్యపోయి వుండెడివారము. కారులను గూర్చి ఎటువంటి లేఖనములు లేకపోవుట అంటే వాటిని ఎలా ఉపయోగించవలెనో దేవుడు యేమియు వెల్లడి చేయలేదని మనకు తెలుపుచున్నదా? కారు ఉపయోగించుటను గూర్చిన ఈ ప్రశ్నకు సంబంధించినట్టుగా యేసు అధికారమునకు ఎటువంటి దృష్టిని కేంద్రీకరించకుండా, మనము మనకు యిష్టమైన రీతిలో నిర్ణయించుకొను స్వతంత్రతను పూర్తిగా కలిగియున్నామా?

ఈ ప్రశ్నకు సంబంధించిన క్లుప్తమైన సమాధానము "లేదు" అని. అంత మాత్రమే కాకుండ, దేవునిని మనము సంతోష పెట్టవలెననినట్లు మనము కారులను ఉపయోగించవలెను అను దానిపై కొన్ని షరతులను తప్పక అమలుపరచవలెను. ఈ షరతులు యితరుల పట్ల సరిగా వ్యవహరించవలెను అను బైబిలు సంబంధమైన నియమములతో కూడిన మరియు మనము కారును నడుపు మార్గమునకు వర్తించు ప్రభుత్వ నియమములకు విధేయత చూపవలెను అనువాటికి మధ్య ఒత్తిడికి గురిచేయును. ఈ ఒత్తిడికి (tension) యేసు అధికారమును ఎట్లు వర్తించునో అర్థము చేసుకొనుటకు, బైబిలునందు బోధించబడిన నియమముల యొక్క అంతరార్థమును మనము చూడవలెను. అంతరార్థమును మరియు రాబట్టదగిన అర్థమును కనుగొను (implication and inference) హేతుబద్ధత యొక్క తార్కిక ప్రక్రియను (logical process of reasoning) విశ్లేషించుటకు మనము కొంత సమయమును కేటాయించుదము.[2]

"అంతర్లీనార్థము" (implication) అను పదమును నిఘంటువు, "మొదటిది సత్యమైనప్పుడు రెండవది అసత్యము కాదు, అను విధముగా రెండు నిర్వచనముల (లేఖనముల)కు మధ్యగల సంబంధము నిర్వచించెను."[3] ఒక తర్క గ్రంథము దానిని వివరణాత్మకముగా వివరించును:

> ఒక వాదనలోని ఆధారవాక్యములోని ముగింపును కలిగి ఉన్నదని మనము చెప్పినప్పుడు, ఆ వాదన (valid deductive argument) క్రమబద్ధమైన నిగమిత వాదనయని దాని అర్థం. మరింత సాధారణముగా, ఒక వాక్యమును లేదా వాక్యముల గుంపు మరొక వాక్యమును కలిగియున్నదని చెప్పుట యొక్క అర్థమేమనగా, మొదటిది సత్యమైతే తరువాతది కూడ తప్పకుండ సత్యమగును. ఒక న్యాయబద్ధమైన నిగమిత వాదనలో ఆధార వాక్యము ముగింపును ఊహించి రాబట్టునని మేము చెప్పడం లేదు. అలా చెప్పుట మంచి భాషకాదు. అంతరార్థం అనేది వాక్యముల మధ్య ఆధారము కలిగించు తార్కిక సంబంధం; ఊహించి రాబట్టు అనేది ప్రజలు ఒక వాక్యమునుండి మరొక వాక్యమును రాబట్టు క్రియయై యున్నది. సత్యమును అంతరార్థము (implication) ద్వారా కనుగొనుటనే "రాబట్టదగినది" అని మనము అంటున్నాము. ఒక అంతరార్థమును గుర్తించినప్పుడు మనం తార్కికంగా "రాబట్టుదము" (inference).[4]

అదేవిధముగా మరొకసారి, ఈ నిర్వచనముల ఆలోచనాత్మక అర్థమును కొన్ని ఉదాహరణలను ఉపయోగించుటచే మనము మెరుగైన రీతిలో చూడగలము. నేను నా జేబులో సామాన్యమైన విలువగల మూడు అమెరికన్ నాణెములు, మొత్తము అన్నీ కలిపి డెబ్బది ఐదు సెంటులు (పైసలు), కలిగియున్నానని చెప్పితినని అనుకోండి. మీరు అమెరికా నాణెములతో పరిచయము కలిగియున్నట్టయితే, మూడు నాణెములు ఒక్కొక్కటి పావు (quarters) యైయున్నవని మీరు తెలిసికొందురు. అయితే, అమెరికా నాణెముల యొక్క విలువను గూర్చి యెరుగక పోవుట, జ్ఞానమునకు సంబంధించిన సమస్యయైయున్నది. కాని తర్కము యొక్క సమస్య కాదు. ఒకడు అమెరికా నాణెములను గూర్చి యేమైనను యెరిగినప్పటికి లేదా యెరుగక పోయినప్పటికిని అంతర్లీనముగానున్న సత్యము ఎప్పుడు ఒకే రీతిగా నుండును. ఈ ఉదాహరణ సత్యమును గూర్చి ముఖ్యమైన సత్యమును వివరించును: ఒక విషయము సత్యము అయితే, దానిని మనము యెరిగినప్పటికి, ఎరుగకపోయినప్పటికీ అది సత్యమై యున్నది. అంతరార్థము ద్వారా మరియు రాబట్టదగిన అర్థము ద్వారా సత్యమును తెలుసుకొనుట కూడ అలానే ఉండును.

యిక్కడ మరొక ఉదాహరణ పేర్కొనబడెను. మీరు నేను ఒక గోడ కట్టుచున్నామని భావించండి. గోడకు పునాదిని మనము వేయబోవు చుండగా, పునాది వేయబడవలసిన ప్రదేశము ఖచ్చితముగా పదమూడు అడుగుల పొడవు అని మనము నిర్ణయించితిమి. పునాది కొరకై మనము ఒక పెద్ద దిమ్మెను ఎంచుకొనినప్పుడు, అది ఖచ్చితముగా ఎనిమిది అడుగుల పొడవుగల ముక్క అని మనము కనుగొంటిమి. తరువాత ఇంకను మనము విడచిపెట్టిన ఖాళీని పూరించుటకు ఎంత ముక్క మనకు అవసరమైయున్నది? అది ఎంత పొడవు వుంటుంది? మనము కొలువవచ్చును. కాని మనము కొలువ వలసిన అవసరములేదు. అంతర్లీనార్థము (implication)చే (ఈ సందర్భములో తేలికపాటి లెక్క) మనకు ఐదు అడుగుల పొడవైన దిమ్మె మనకు అవసరమైయున్నదని మనకు తెలియును. ఆ దిమ్మె యొక్క పొడవును గూర్చిన సత్యము ఏమైయున్నదనగా, మనము కొలచుటచే (బహిర్గత జ్ఞానము) లేదా హేతుబద్ధముగా ఆలోచించుటచే (అంతర్గత జ్ఞానము) మనము కనుగొనునప్పటికిని నా సత్యము ఒకటైయున్నది.

"ఋజువులను బట్టి రాబట్టుట" (inference) అను పదము యొక్క అర్థము ఏమిటంటే అంతర్లీనార్థము ద్వారా మనము సత్యమును కనుగొనుట. మనము ఒక అంతర్లీనార్థమును గుర్తించినప్పుడు చేయు హేతుబద్ధ ఆలోచన (ఋజువు) లను బట్టి రాబట్టుట (inference).

ఈ ప్రక్రియకు సంబంధించి హెచ్చరిక అవసరమైయున్నది. అజాగ్రత్తగా హేతుబద్ధత విశ్లేషణ చేయుట, వాస్తవానికి అది కాక పోయినప్పటికిని వాదమునుండి ఒక తర్కమును వెంబడించి నిర్ధారణకు రావచ్చును. యిది రెండింటిలో ఒక విధముగా సంభవించును. ఒకడు, కొన్ని ఆధార వాక్యములనుండి తార్కికముగానుండు ఒక ముగింపును తీసుకొనివచ్చును, కాని అది వాస్తవమునకు అసత్యమైయున్నది, ఎందుచేతననగా, ఒకటి లేదా రెండు ఆధార వాక్యములు తప్పుగా ఉన్నవి. అసత్య ఆధారవాక్యములు సత్యవంతమగు ముగింపుగా రూపొందలేవు. అందుకు భిన్నముగా, అసత్య ముగింపును ఆమోద యోగ్యమగు సత్య సంబంధమైన ఆధారవాక్యములనుండి కలుగదు.[5] అదేవిధముగా, ఆధార వాక్యములనుండి ముగింపు తార్కికంగా ఉండనప్పటికిని ఒక వాదన సత్యమైన ఒక ముంగింపునకు రావచ్చును.[6]

మంచి వాదము రెండు *షరతులు* కలిగియుండవలెను. మొదటిగా ప్రశ్నలోని ప్రతిపాదనలు (వ్యాఖ్యానములు) ఖచ్చితముగా సత్యమైయుండవలెను. రెండవదిగా పదముల యొక్క కూర్పు ఆమోద యోగ్యమగు రీతిలో జత చేయబడవలెను. ఇంకొక మాటలలో, వాదోపవాదములతో కూడిన ఎటువంటి అసత్య సంగతులు లేకుండ ఉండవలెను. కేవలము ఈ రెండు షరతులు నెరవేరినప్పుడు యే వాదమైనను *యోగ్యమైనదిగా నుండును.*

హేతుబద్ధమైన ప్రక్రియయందు తప్పులు చేయుట సాధ్యమైనప్పటికిని, సత్యమును తెలియజేయుటకు హేతుబద్ధత నమ్మదగినది కాదు అని అర్థము కాదు. రెండు లేదా అంతకంటె ఎక్కువైన వివరణాత్మకమైన (నేరుగానున్న) వ్యాఖ్యానముల ద్వారా అంతర్లీనార్థముల చూచుటచే సత్యము కనుగొనబడును. మరొక మాటలో, హేతుబద్ధమైన దృష్టి కోణంనుండి, సత్యమును యెరుగుటకు రెండు మార్గములు కలవు, బహిర్గతము మరియు అంతర్గతము. ఒకటి మరియొక దానివలననే బంధించునదై ఉండును. ఆచరణలో, హేతుబద్ధమైన ఈ ప్రక్రియ, అనేకులు భావించుచున్నదాని కంటె ఎంతో ఎక్కువగా బైబిలు పఠనమందు ఉపయోగించబడెను. ఈ నియమమును ప్రయోగాత్మకముగా మనము చూచుదుము.

## కొన్ని బైబిలు సత్యములు అంతర్లీనార్థముల ద్వారా తెలియును

మొదటిగా కార్లను ఉపయోగించుటను గూర్చిన ఉదాహరణకు మనము తిరిగి వెళ్లుదము. కార్లను ఎట్లు ఉపయోగించవలెనను దానిని గూర్చి మనము ఆలోచించునప్పుడు, మనము వెనువెంటనే వేగమునకు సంబంధించిన, ఉపయోగించవలసిన ఇంధనమునకు సంబంధించిన మరియు కాలుష్యమును నియంత్రించు పరికరములకు సంబంధించిన ప్రభుత్వ అధికారముచే యివ్వబడిన చట్టములను గుర్తింతుము. క్రైస్తవులు ప్రభుత్వము యొక్క చట్టములకు విధేయత చూపవలసిన అవసరత యేమైన ఉన్నదా? ఖచ్చితముగా, మనకు ఉన్నది. క్రొత్త నిబంధనలోని ఆ అంశముపై కేవలము ఒక వ్యాఖ్యానము మాత్రమే కాదుగాని, రోమీయులకు 13:1–7నందలి పౌలు యొక్క చర్చ అత్యంత సమగ్రమైనదై యుండ వచ్చును. బైబిలు వివరణాత్మకముగా (నేరుగా) మనము “ప్రభుత్వ అధికారులకు లోబడియుండవలెనని” బోధించుచున్నది, అనగా, ప్రజా ప్రభుత్వముచే యియ్యబడిన చట్ట ములకు విధేయత చూపవలెను.

పౌర చట్టములకు విధేయతను చూపుటకు మినహాయింపులను గూర్చి బైబిలు యేమైనను చెప్పుచున్నదా? అవును, అది చెప్పుచున్నది. యూదులు తమ రోమా పరిపాలకులకు పన్నులు చెల్లించవలెనా, చెల్లించకూడదా అని ఆయన అడుగబడినప్పుడు, యేసు అటువంటి మినహాయింపును గూర్చి సూచించెను. ఆయన యొక్క సమాధానము రెండు పరస్పర విరుద్ధమైన సంగతుల మధ్య జాగ్రత్తగా తిరుగును: “ఒక దేనారము నాకు చూపుడి. దీని మీది రూపమును పై వ్రాతయు ఎవనివని అడుగగా వారు ‘కైసరువనిరి’ అందుకాయన – అలాగైతే కైసరువి కైసరునకును దేవునివి దేవునికిని చెల్లించుడని వారితో చెప్పెను” (లూకా 20:24, 25). అపొస్తలుల కార్యములు 3–5 అధ్యాయాలయందు అపొస్తలులు ఇశ్రాయేలు పాలకుల ముందుకు తేబడి మరియు యేసును గూర్చి ప్రకటించుటను మానవలెనని చెప్పబడినప్పుడు, “అందుకు పేతురును అపొస్తలులును – మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా” (అపొస్తలుల కార్యములు 5:29) అని అన్నారు.

ఈ రెండు లేఖన భాగములు ప్రభుత్వ అధికారములకు సంబంధించి దేవుని ప్రజలు ఎట్లు ప్రవర్తించవలెనో అను దానిని గూర్చి వివరణాత్మకమైన రెండు నిర్వచనములు కలిగియున్నవి. సాధారణముగా, మనము దేశచట్టములకు విధేయత చూపవలెను, అయితే, బయలుపరచబడిన దేవుని చిత్తముతో సరిపడనటువంటి దానిని దేశ చట్టములను బట్టి అనుమతించినప్పుడు ఈ సాధారణ నియమమునకు మినహాయింపు ఉన్నది. కేవలము పరిస్థితులలో, మనము దేశ చట్టములకు విధేయత చూపనక్కరలేదు.

ఇది ఎట్లు మనము కార్లు ఉపయోగింగిచుటకు వర్తించును? మనము దేవుని ఆజ్ఞలకు విరుద్ధము కాని అన్ని చట్టములకు విధేయత చూపవలెనని ఆశించబడితిమి. కారులను ఉపయోగించుటకు సంబంధించిన చట్టములను ప్రభుత్వము కలిగియుంటుండగా, మనము దేశ చట్టమును బట్టి మనము ఉపయోగించవలెను. మినహాయింపులకు సంబంధించి, దేవుని యొక్క గుణలక్షణము మరియు చిత్తముతో సమన్వయము కలిగి జీవించుటను నిరోధించు చట్టమును ఆచరించకపోవు స్వాతంత్ర్యమును మనము కలిగియుంటిమని మనము అర్థము చేసుకొంటిమి. గుండెపోటు వచ్చిన వ్యక్తిని దగ్గరలోని ఆస్పత్రికి వేగముగా చేర్చుట ప్రభుత్వ చట్టములను అనుసరించుటలోని సాధారణ నియమములకు ఒక మినహాయింపు అయి ఉండవచ్చును.[7]

ఈ సంగతులను మనము ఎట్లు నేర్చుకొందుము? మనము వాటిని హేతు బద్ధముగా ఆలోచించుటచే నేర్చుకొందుము. మరింత ప్రత్యేకించి, దేవుని చట్టమును అతిక్రమించవలసిన వాటిని మినహాయించి, తక్కిన చట్టములకు మనము విధేయత చూపవలెనని వివర ణాత్మకమైన బోధలనుండి వచ్చు అంతర్లీనార్థములను చూచుటచే మనము నేర్చుకొందుము.

సత్యముగా అంగీకరించబడిన అనేక నిర్వచనములు ఇదే ప్రక్రియ ద్వారా నేర్చుకొనబడును. ఉదాహరణకు, వివరణాత్మకమైన ఋజువును బట్టి యేసు బెత్లెహేములో జన్మించెనని మనము యెరిగితిమి (మత్తయి 2:1-16; లూకా 2:4-12), అయితే అంతర్లీనార్థమునుండి మరియకు ఇంకను పిల్లలు కలరని మనము నేర్చుకొనవచ్చును. మరియ యేసు తల్లి అని మనము యెరుగుదుము (మత్తయి 1:16; 2:11). అదేవిధముగా మనము యేసు యొక్క సహోదరులు మరియు సహోదరీల యొక్క వచనములు కూడ మనము కనుగొందుము (మత్తయి 13:55, 56). ఈ అంతర్లీనార్థమును చూచుటచే (implication) మరియకు జన్మించిన బిడ్డ యేసు ఒక్కడు మాత్రమే కాదు అని భావించగలము (infer).

ఇదేసంగతిని కొన్ని బోధనాపరమైన సత్యముల (doctrinal truths)కు సంబంధించి మనము కనుగొందుము. ఉదాహరణకు, లేఖనములయందు ఎక్కడైనను డేవిడ్ ఆన్‌గ్విష్ తన పాపముల నిమిత్తము మారు మనస్సునొందవలెనని బహిరంగముగా (explicitly) చెప్పిన వచనమును మనము కనుగొనలేము. అయినప్పటికి, అపొస్తలుల కార్యాములు 17:30 వివరణాత్మకముగా ఈలాగు చెప్పుచున్నది. "అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు." డేవిడ్ ఆన్‌గ్విష్ అను వ్యక్తి "అంతటను అందరును" అను గుంపులో భాగమైయున్నాడు. గనుక, ఈ లేఖన భాగము యొక్క నిర్వచనము నుండి డేవిడ్ ఆన్‌గ్విష్ మారుమనస్సు పొందవలెనని మనము భావింతుము (infer).

మరొక అంతర్లీనార్థమైన ఉదాహరణయేమైయున్నదనగా దేవుడు ఒకేఒక సంఘమును స్థాపించెను. వాస్తవానికి, ఇది రెండు రీతులుగా భావ మిచ్చును, మొదటిగా "సంఘము'

'నకు సంబంధించి ఎన్నో లేఖనములను మనము కనుగొందుము (1 కొరింథీయులకు 12:28; గలతీయులకు 1:13; ఎఫెసీయులకు 1:22). యేసు తన "సంఘము" (ఏక వచనము; మత్తయి 16:18)ను కట్టునని వాగ్దానము చేసెనని కూడ మనము గమనింతుము. ఈ లేఖన భాగములనుండి ఒకే ఒక సంఘము ఉన్నదని ఆలోచించుటను మనము ప్రారంభింతుము.[8] పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో ఉపయోగించిన రెండు పదములను మనము చూచినప్పుడు మొదటి శతాబ్దమునందు ఉనికిలో ఉన్న సంఘము మరియు యేసు అనేక సంఘములను కట్టెనను అన్ని అనుమానములు తొలగిపోవును. ఎఫెసీయులకు 1:22, 23నందు, ఆయన ఈలాగు వ్రాసెను. దేవుడు "సమస్తమును ఆయన పాదముల క్రిందవుంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది." ఎఫెసీయుల పత్రికయందంతటను, "*సంఘము*" అను పదమునకు పర్యాయ పదముగా "శరీరము" అను పదమును పౌలు ఉపయోగించెను (ఎఫెసీయులకు 3:6; 4:12, 16; 5:23, 30). ఎఫెసీయులకు 2:16 మరియు 4:4నందు "ఒకే శరీరము" అని ఆయన ఉపయోగించెను. ఆయన ఎన్నడైనను "ఒకే ఒక్క సంఘము ఉన్నది" అని వివర ణాత్మకముగా (explicit) చెప్పెనా? లేదు, కాని సంఘము మరియు శరీరము ఒక్కటే అయినట్లయితే ఒక్కే ఒక్క శరీరము ఉన్నది. గనుక, అంతర్లీనార్థముచే, ఒకే ఒక సంఘము ఉన్నది. ఇంకను చూచిన, ఎఫెసీయులకు 5:23నుండి, "క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు" అని మనము నేర్చుకొందుము, రక్షింపబడిన వారిలో భాగముగా ఉండునట్లు ఒకడు ఒక సంఘములో భాగమైయుండవలెను అని మనము భావించవచ్చును (infer).

## ముగింపు

అంతర్లీనార్థము మరియు భావించుట ద్వారా హేతుబద్ధముగా ఆలోచించు ప్రక్రియను పరిశీలించుటకు సమయమును కేటాయించుదము, యిక్కడ మనము అలసిపోయి లేదా ఏదో ఒకదానికి కొంత భయపడుతూ ఉన్నట్టుగా అనిపించవచ్చును. ఈ చర్చ బైబిలు పఠనమును కావలసినదానికంటె మరింత కష్టతరముగా చేయవచ్చును. అయినప్పటికి, యిక్కడ మనము చేసినదంతయు, మనలో ఎక్కువమంది యాదృచ్ఛితముగా చేయు ప్రక్రియలోని ప్రతి ఒక్క అంశమునకు సమయమును కేటాయించితిమి. విశ్వాసులుగా మన యొక్క బైబిలు పఠనమునందు కృషి చేయుటను మనము వృద్ధి చేసుకోవలెను, మనము దేనినైతే విశ్వసించుచున్నామో దానిని సమగ్రముగా తెలియజేయుటకు తగిన జాగ్రత్తను పెంపొందించుకొనవలెను.

అదే సమయంలో దేవుని యొక్క చిత్తమును వెల్లడి చేయుటకు ఆయన యెంచుకొనిన మార్గమునందలి దేవునియొక్క జ్ఞానమును గమనించని ప్రక్రియయందు మనము భాగము పుచ్చుకొనకూడదు. దేవుడు ఆయనతో సంబంధమును ఏర్పాటు చేసుకొనుటకు మనలను అనుమతించుచున్నాడు. మనము ఆయన యొక్క చిత్తమునకు మరియు క్రీస్తు అధికారమునకు సంపూర్ణమైన విధేయతను చూపుచుండుటకు కొనసాగించుచుండగా లెక్కకు మించిన సందర్భములకు వర్తింపజేయబడు సత్యమును గూర్చిన గొప్ప నియమములను ఆయన బయలు పరచెను.

---

## సూచనలు

[1]ఈ అభియోగము అనేక రూపములను కలిగియుండును, బైబిలు విమర్శకులచే వేయబడెను. ఆధునిక శతాబ్దము యొక్క అవిష్కరణలు కనుగొనుటకు ముందే బైబిలు రచనలు ముగిసెను అనగా, బైబిలు నేటి కాలపు జీవితము యొక్క సమస్యలను గూర్చి మాట్లాడుటలేదని వారు విశ్వసింతురు. ఆలోచిస్తే, బైబిలు కేవలము ఒక నియమముల పుస్తకము ఉన్నట్లయితే ఈ విమర్శలు మరొక విధముగా ఉండి ఉండెడివి. దీనికి భిన్నముగా, బైబిలు అటువంటి గ్రంథము కాదు. మరియు ఎన్నడును అటువంటి గ్రంథమని పేర్కొనలేదు. అంతకంటె దేవుని చిత్తమును బయలుపరచుటలో బైబిలు సమగ్రమైన గ్రంథమై యున్నది. అన్ని కాలములకు, స్థలములకు మరియు సందర్భములకు బోధించు నియమముల రూపమునందు ఎట్లు ఆయన యొక్క చిత్తము బయలుపరచబడెనో మనము చూచినప్పుడు ఎంతో ఎక్కువగా దేవుని యొక్క జ్ఞానమును మనము ఘనపరతుము. [2]తర్కమును ఉపయోగించుటను గూర్చి కొందరు విమర్శించిరి, మరియు ప్రత్యేకించి అంతర్లీనార్థమును చూచుటలోని ప్రక్రియను మరియు సరియైన భావమును తీయుటను విమర్శించిరి. ఈ విమర్శలు, హేతుబద్ధత నిరాధారమై యుంటుండగా, మేము సరిగా వాదిం–చితిమి అని మరియు అందుచేత మేము యేమైతే అసత్యము అని అనుకుంటున్నామో అది యితరులకు వర్తింపజేయుటకు ప్రయత్నము చేయు హక్కు లేదని వాదింతురు. దీనికి ప్రతిస్పందనగా, ప్రజలు సరిగానే హేతుబద్ధముగా ఆలోచింతురని నేను తప్పక అంగీకరింతును, అయితే ఇది సమస్త హేతుబద్ధ ఆలోచనల యొక్క యోగ్యతను తక్కువగా అంచనా వేయు ఆలోచనను నేను ప్రశ్నించుచున్నాను. తరుచుగా, హేతుబద్ధమైన అలోచనకు వ్యతిరేకముగా వాదించి విమర్శకులు కేవలము విజ్ఞానమునకు [శాస్త్రపరమైన జ్ఞానమును మాత్రమే నమ్మవలెనని వాదించువారు కూడ ఒక దానిని గూర్చి వాదింతురు. దీనినిబట్టి మనము మన] జ్ఞానేంద్రియములచే దేనినైతే అనుభూతి చెందుదుమో మనము దానిని మాత్రమే యెరుగుము అనునది వారియొక్క సాధారణమైన అర్థమై యున్నది. ఈ ఆలోచనలో (view) రెండు సమస్యలు కలవు. (1) విజ్ఞాన శాస్త్రపరమైన జ్ఞానము (scientific knowledge) హేతుబద్ధతతో (reasoning) కూడియున్నది. శాస్త్రజ్ఞులు ఒక సూత్రమును (phenomena) అమలుచేసి, తరువాత, వారు గమనించిన దానినుండి, మరియొక సూత్రము కూడా ఉంటుంది అని తీర్మానింతురు (ఒక కణములోనే ప్రోటీనులు మరియు న్యూట్రానులు ఉండుట ఒక ఉదాహరణయై యున్నది.) (2) మన యొక్క జ్ఞానేంద్రియము మోసగించబడును. ఒక గ్లాసు నీళ్ళలో ఒక పెన్సిలును పెట్టుము, మరియు నీకన్నులు నీకు అది వంగినదని తెలియజేయును. మండువేసవి కాలంలో నీ ముందర ఉన్న రహదారిని చూడుము, అక్కడలేని నీటి మార్గమును నీవు చూతువు. ఎందుకు మన కన్నులు మనలను మోసగించుచున్నవో మరియు అటువంటి పరిస్థితులను అనుమతించుచున్నామో మనము అర్థము చేసుకొనగలము. అయితే ఆ తప్పులను మన జ్ఞానేంద్రియముల ద్వారా మనము సత్యమును లేదా వాస్తవమును ఎరుగు అవకాశమును ఖండించలేము. రెండవ సమాధానము యేమైయున్నదనగా, వారు అట్టి తీర్మానమునకు వచ్చుటకు వారు ఉపయోగించిన హేతుబద్ధతైయున్నది. ఒక తప్పును హేతుబద్ధమైన ఆలోచన యొక్క ఖచ్చితమైన ఉదాహరణకు మరియు హేతుబద్ధత ఎల్లప్పుడు లెక్కించరాదు అను వారి యొక్క సాధారణమైన నిర్ణయమునకు మధ్యగల సంబంధమును వారు గ్రహించలేరు. (చూచుట, వినుట, స్పందించుట, వాసనచూచుట, లేదా రుచి చూచుట). ఈ నిర్ణయమునకు వారు హేతుబద్ధముగా (తప్పుడుగా) ఆలోచించుటచే వచ్చిరి. ఈ వాదము మరియు దీని యొక్క నిర్ణయము, ఒక ముగింపునకు వచ్చుటలోని ప్రక్రియతో సరిపోవుటలేదు. అందుచేత ఈ పదము తన బరువు కింద తను పడెను. [3]*Random House Webster's College Dictionary,* 2d ed. (1999), s.v. "implication." [4]Stephen F. Barker, *The Elements of Logic,* 2d ed. (New York: McGraw-Hill Book Co., 1965), 24. [5]"… నిగమిత వాదము (deductive argument) [అంతర్లీనార్థములు ఉపయోగించు ఒక విధమైన వాదము] యోగ్యమైనప్పుడు కూడా దాని యొక్క ముగింపు సత్యము కాక పోవచ్చును. ఉదాహరణకు … ఎగిరే జీవులన్నిటికి రెక్కలు ఉండవా; పందులు అన్నీ ఎగురును; అందుచేత పందులన్నిటికి రెక్కలు ఉండునా అనునది మినహాయింపు ద్వారా యోగ్యమైన వాదనయైయున్నది. అదేమిటనగా, కనిపించునవన్నీయు సత్యము అయినట్లయితే, ముగింపు ఖచ్చితముగా సత్యమైవుండి తీరవలెను. అయితే ముగింపు తప్పైయున్నది, మరియు ఇది సాధ్యమే ఎందుచేతననగా కనిపించే అంతయు సత్యముకాదు" (Ibid., 24). [6]"ఆమోద యోగ్యము కాని విధముగా ఒక నిర్ణయమునకు వచ్చుట ఒక్కొక్కసారి నిజమై యుండును అని మనము గమనించవలెను. ఉదాహరణకు, 'ఈ వాదము అన్ని పక్షుల రెక్కలను కలిగియుండును; మరియు అన్ని కోళ్ళు రెక్కలు కలిగియుండును,' అందుచేత అన్ని కోళ్ళు పక్షులై యున్నవి అను వాదము ఆమోదయోగ్యము కాక పోయినప్పటికిని అట్టి నిర్ణయములు సత్యమగును" ("ఈ ఉదాహరణ ఆమోద యోగ్యము కానిదని ఒకడు చూడకపోయినప్పుడు, అతనికి చూపించు మంచి పద్ధతి అలంకారమును ఉపయోగించి చెప్పవలెను. మనము అతనికి ఈలాగు చెప్పుదుము. 'ఇది ఆమోద యోగ్యమని మీరు చెబితే, అప్పుడు, అన్ని పక్షులకు కాళ్ళువుండును, అన్ని పందులకు కాళ్ళు ఉండును. మరియు అందుచే అన్ని పందులు పక్షులై యున్నవి అను ఆమోద యోగ్యమైన వాదనను చెప్పియుందురు.' అందుచేత ఇట్టి విధమైన హేతుబద్ధతయందు పైకి కనిపించునవి ఆమోద యోగ్యమైన మినహాయింపునకు కావలసిన ఖచ్చితత్వముతో ముగింపును బలపరచదని మనము అతనికి చూపించుదుము.") (Ibid.) [7]కొన్ని నియమములు

యితర నియమముల కంటే ఎంతో ముఖ్యమైనవని మనకు చూపించుటకు ఇది కేవలము ఒక ఉదాహరణయై యున్నది. యిక్కడ ఆలోచించవలసిన సంగతి, దేవునికి విధేయత చూపవలెనను నియమము ప్రభుత్వమునకు విధేయత చూపవలెనని నియమము కంటే ప్రాముఖ్యమై యున్నది. మరొక ఉదాహరణ యేమైయున్నదనగా, ప్రజలకు వర్తించు నియమములకంటె ప్రజలకు మేలైన దేదో దానికి ప్రాధాన్యతనిత్తురు. అయితే ప్రతి ఒక్కరు ఈ ఆలోచనను అర్థము చేసుకొనకపోవచ్చును. సువార్త రచనలలో ఈ ఉదాహరణ అనేక మారులు వివరించబడెను, ప్రజల యొక్క శ్రేయోభివృద్ధి ప్రాధాన్యమైనప్పుడు నియమమును ఆచరించపోవుటను బట్టి ఆయన కాలము నందలి మతనాయకులకు యేసు విమర్శించ బడినప్పుడు ఈ ఉదాహరణ వివరించబడెను (ఉదాహరణకు, చూడు మార్కు 2:13–17, 23–28; 3:1–6). యేసు ఈ ఆలోచన మరియు వారు విశ్రాంతి దినమునాడు గొఱ్ఱెను బయటకు తీసి, యేసు ఆ దినమునాడే స్వస్థత చేస్తే విమర్శించి యుంటుండగా, ఆ విమర్శకుల యొక్క నిలకడలేని దినము అను ఈ రెంటి యొక్క వైరుధ్యమును యేసు చూపించెను. (మత్తయి 12:9–14 చూడు.) [8]ఒక నిర్ణీతమైన స్థలములో ఉన్న సంఘమును గూర్చి తెలియజేయుటకు “సంఘము” అని కొన్నిసార్లు వాడిన పదమును గమనింపుము (1 కొరింథీయులకు 1:2 చూడు). కొన్ని సార్లు “సంఘములకు” అని కూడా తెలియజేయబడినదానిని కూడా గమనింపుము (బహువచనము; అపొస్తలుల కార్యములు 15:41; 16:5; 2 కొరింథీయులకు 8:1; గలతీయులకు 1:2). క్రొత్త నిబంధనలో *ekklesia* అను గ్రీకు పదము వివిధరకములుగా ఉపయోగించబడెను. మనము సార్వత్రిక సంఘములు అని పిలచుచున్నావేమో అట్లు కొన్ని సార్లు తెలియజేయుచున్నది. మరికొన్ని సార్లు “స్థానిక సంఘము” (congregation) అని మనము ఉపయోగించు భావనలో ఉపయోగించబడెను.